తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 17-04-2025


## పేకాట స్థావరాల పై పోలీసుల దాడి తొమ్మిది మంది పై కేసు: ఎస్సై వెంకటేష్ రెడ్డి

:సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామ శివారులో మంగళవారం రాత్రి జొన్న చెన్లల్లో విడి విడిగా చెట్ల కింద పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమచారం రావడంతో వెంటనే ఎస్సై వెంకట్ రెడ్డి సిబ్బంది కరుణాకర్, ప్రశాంత్, ధనరాజ్, ఫర్హాన్ లతో కలిసి దాడి చెయ్యగ తొమ్మిది మంది పేకాట ఆడుతుండగా పట్టుకోవడం జరిగింది. పేకాట రాయుల వద్ద మొత్తం 5750/- రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చెయ్యడం జరిగింది. పట్టు బడ్డ వారిని కోర్టులో ప్రవేశ పెట్టడం జరుగుతోందని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. అలాగే మండలంలో ఎవరైనా పేకాట ఆడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతయాని ఎస్సై వెంకటేష్ రెడ్డి తెలిపారు.

# భూ భారతి చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

### రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

### భూ భారతి చట్టంపై అధికారులు అవగాహన కల్గి ఉండాలని రైతు సంక్షేమసంఘం కమిషన్ చైర్మన్





**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** కోదండ రెడ్డి అన్నారు.బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ భవనం లో తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో భూ భారతి చట్టం పై, రెవెన్యూ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఆర్డీవోలు,తాసిల్దార్లు, వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్,రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ 13 నెలల పాటు 18 రాష్ట్రాల చట్టాలను పరిశీలించి రూపొందించిన పటిష్ట చట్టం భూభారతి చట్టమని రైతులకు చెందిన భూముల రికార్డుల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసేలా రూపొందించిన చట్టమని, రెవిన్యూ ఉద్యోగులు రైతులకు చట్టం గురించి పూర్తి అవగాహన కలిగించాలని,ధరణి చట్టంలోని లోపాలన్నిటిని భూ భారతి పరిష్కరిస్తుందని, రెవెన్యూ అధికారుల గౌరవం తిరిగి వచ్చేలా రైతులకు భూమి హక్కులు

మిగతా 2లో





# గాంధీ కుటుంబంపై బీజేపీ నరేంద్ర మోదీ కక్ష సాధింపు

- దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబం
- సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై ఈడి చార్జిషీట్
- వేధింపులకు, కక్ష సాధింపులకే ఈడి ని వాడుకుంటున్న బిజెపి
- మేమున్నామంటూ దేశమంతా ముక్తకంఠంతో మద్దతు
- కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ధర్నా
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంపై కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, బిజెపి ప్రభుత్వానికి మంచిది కాదని, ఈడి తీరును రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై ఈడి చార్జిషీట్ లకు నిరసనగా బీజేపీ కి వ్యతిరేకంగా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ భారీ ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల ఈడి వేధింపులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ బీజేపీ కి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా కింద కూర్చొని

మిగతా 2లో





## ఉప ముఖ్యమంత్రిని కలిసిన మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గం

మెదక్ (ప్రజాజ్యోతి ): ప్రజాభవన్లో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను బుధవారం నాడు మర్యాదపూర్వకంగా మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య,మాలల హక్కుల సాధన సమితి నర్సాపూర్ తాలూకా అధ్యక్షులు నీరుడి కృష్ణ, కమిటీ సభ్యులు నిరుడి విష్ణు, ముద్దంగుల ప్రసాద్ లు కలిశారు. జిల్లా,మండల కేంద్రాలలో అంబేద్కర్ భవనాలు నిర్మించాలని అదేవిధంగా ఏడుపాయల దేవస్థానం వద్ద మాలలకు స్థలాన్ని కేటాయించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలను యధావిధి స్థలాలలో పున: ప్రారంభించాలని కోరారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించి యధావిధిగా స్థలాల్లో నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల పెంటయ్య, బొమ్మల మైసయ్య, నిరుడి కృష్ణ నిరుడి విష్ణు,ముద్దంగుల ప్రసాద్.తదితరులు ఉన్నారు.

## భూములకు పట్టా పాస్'పుస్తకాలు ఇవ్వండి..!

నర్సాపూర్(ప్రజాజ్యోతి): భూములకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని నర్సాపూర్ ఆర్డిఓ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మద్దతుగా ధర్నా నిర్వహించారు.బుధవారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం,సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు మాట్లాడుతూ కొల్చారం మండలం గ్రామంలో 70 సంవత్సరాలుగా తాతలు,తండ్రులు సర్వేనెంబర్ 209లో కబ్జాలో ఉన్న రెవెన్యూ భూమికి పట్టా పాస్'పుస్తకాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేసిన భూ పోరాటాలకు అధికారులు స్పందించి 2012లో సర్వే చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చి,నేటి వరకు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు 70 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న భూమికి పట్టా పాస్ బుక్ కావాలని 2002 నుండి సిపిఎం పార్టీ పోరాటాలు చేయడంతో ఏడు మందిపై కేసులు నమోదు చేశారు.209 సర్వే నెంబర్'లో 93.13 ఎకరాల భూమి ఉందని గ్రామానికి చెందిన 110 కుటుంబాలు వ్యవసాయం చేస్తూ ఏడాదికి రెండు పంటలు తీస్తున్నారని పేర్కొన్నారు.అప్పటినుండి అధికారులు సర్వే చేసినప్పటికీ 8 ట్రాన్స్ఫార్మర్లు 28 బోర్లతో రైతులు వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు.2012 సంవత్సరంలో రెవెన్యూ,అటవీశాఖ అధికారులు సర్వే నిర్వహించి పట్టా పాస్ బుక్ ఇస్తామని నేటి వరకు ఇవ్వలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులు కాస్తులో, కబ్జాలో ఉన్న భూములకు పట్ట పాస్ బుక్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.




# భూ భారతి చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

కల్పించేలా, క్షేత్రస్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం అయ్యేలా రూపొందించిన చట్టం భూభారతి చట్టం అని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో అనేక సమావేశాలు నిర్వహించి నివేదికలను పరిశీలించి చేసిన భూభారతి చట్టం సరళీకృతమైనదని,ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్ఐసి (%చీ×జ%) భూ భారతి సాఫ్ట్ వేర్ ని నిర్వహిస్తుందని వివరించారు.ప్రతి రైతుకు, క్షేత్రస్థాయి అధికారులకు తెలిసేలా తెలుగులోనే భూభారతి చట్టాని రూపొందించడం జరిగిందని భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం,రిజిస్ట్రేషన్, %శ్రీ%మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. భూభారతి కీర్తి ప్రతిష్టలు రెవిన్యూ శాఖ కే చెందుతాయని, రెవెన్యూ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందని గుర్తు చేశారు. అవగాహన సదస్సులలో ప్రజలకు భూ భారతి చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు.భూభారతి కీర్తి ప్రతిష్టలు రెవిన్యూ శాఖ కే చెందుతాయని, రెవెన్యూ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందని గుర్తు చేశారు.నకిలీ విత్తనాల తయారీ వ్యవస్థను రూపుమాపేందుకు జిల్లా కలెక్టర్ కృషి చేయాలని, నకిలీ బి.టి, విత్తనాలు తయారు చేస్తున్న ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులను వారి నుండి కాపాడాలని అన్నారు. న్యాయవాది,రైతు కమిషన్ సభ్యులు సునీల్, భూభారతిలోని సెక్షన్లను క్షుణ్ణంగా రెవిన్యూ అధికారులకు వివరిస్తూ ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు తేవడానికి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. భూభారతి చట్టంపై అవగాహన కలిగించేందుకు ఏప్రిల్ 17 నుంచి 30 వరకు రోజుకో మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించి ,రెవెన్యూ సిబ్బందికి ప్రజలందరికీ తెలిసేలా సదస్సులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అర్థం అయ్యేలా, కర పత్రాలు, వాల్ పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క గ్రామ సమావేశం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సమావేశాలు నిర్వహించి, ప్రజల యొక్క భూ సమస్యలు, తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ యాక్ట్ ఉపయోగపడుతుందన్నారు.రెవిన్యూ సిబ్బంది, అధికారులు భూభారతి కార్యక్రమంలో నిమగ్నమై ప్రజలకు భూ సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ప్రజలకు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు, కేవీ నరసింహారెడ్డి, రాంగోపాల్ రెడ్డి, రాములు నాయక్, మరికంటి భవాని, అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబంపై బీజేపీ నరేంద్ర మోదీ కక్ష సాధింపు

(మొదటి పేజీ తరువాయి)

నిరసన తెలిపారు. మోదీ, బీజేపీ కుట్రపూరిత వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు ధోరణి నశించాలి అన్నారు. గుజరాత్ లో జరిగిన ఏఐసిసి ప్లీనరీ సమావేశం తరువాత బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతుంటే కాంగ్రెస్ అగ్రనేతలను ఈడి కేసుల పేరుతో వేధింపులు చేస్తూ ఇబ్బందులు పెడుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడుతూ పెరుగుదల చూసి ఓర్వలేక అది నాయకత్వాన్ని ఈడి కేసుల పేరుతో చార్జిషీట్ ల పేరుతో ఇబ్బందులు పెడుతుందన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక దేశ స్వతంత్ర్యం కోసం పని చేసిందన్నారు. దేశంలో గాంధీ కుటుంబమే ఆస్తులను సంపాదించాలని అనుకుంటే వందల మంది ముఖ్యమంత్రులను కేంద్ర మంత్రులను చేసింది వాళ్ళు అవినీతికి పాల్పడకపోయేదా అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబాన్ని బదనామ్ చేస్తున్నారన్నారు. ఈడి లాంటి సంస్థలను బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలను వేధింపులకు కక్ష సాధింపులకే వాడుతుందన్నారు. రాహుల్ గాంధీ సోనియా గాంధీ లను హుస్నాబాద్ కాంగ్రెస్ అండగా ఉందన్నారు. గాంధీ కుటుంబంపై బీజేపీ నరేంద్ర మోదీ కక్ష సాధింపులను ఖండిస్తున్నాం అన్నారు. 85 సంవత్సరాలు ఉన్న సోనియా గాంధీనీ కూడా విచారణ పేరుతో ఇబ్బంది పెడుతు రాక్షస్వతంతో వ్యవహరిస్తున్నారన్నారు. తనేషాహి నై చెలెగి నరేంద్ర మోదీ తనేషాహి అని దేశం మొత్తం గాంధీ కుటుంబానికి సానుభూతి తెలుపుతుందని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించి రాజ్యాంగాన్ని రక్షించాలని నరేంద్ర మోదీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని పార్లమెంట్ లో మాట్లాడుతుంటే అహ్మదాబాద్ సభతో




బిజెపి ఎక్కడ దెబ్బతింటుందో కాంగ్రెస్ ఎక్కడ పెరుగుతుందో అని అధైర్యపరాచడానికి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. గాంధీ కుటుంబం అవినీతికి పాల్పడితే జైల్లో పెట్టండి కానీ కాంగ్రెస్ బలపడుతుంది అన్నప్పుడు ఇలా ఈడి కేసులతో ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దేశంలో అనేక మంది నిరవ్ మోదీ లు దేశాన్ని దోచుకుంటే చర్యలు లేవన్నారు. దేశం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి, ఎయిర్పోర్ట్, పోర్టులు, రైల్వేలు అన్ని ఆర్థిక సంస్థలు అదానీ, అంబానీలకు అప్పగిస్తున్నారని తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన నెహ్రూ కుటుంబం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వారసులను సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దేశంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి కోరుకునే అందరూ ఈ వేధింపులు ఖండిస్తున్నారు అని తెలిపారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ అధైర్య పడవద్దని వారిని మీ వెంట మేమున్నామని దేశమంతా ముక్తకంఠంతో మద్దతిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నేతలు, అనుబంధ సంఘాల నేతలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, మహిళా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## గేమ్ ఆన్ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం గ్రామంలో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని క్రికెట్ అకాడమీ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.కార్యక్రమంలో భాగంగా సాయిబాబా క్రికెట్ ఆడడం జరిగింది సాయిబాబా మాట్లాడుతూ క్రీడలకు తల్లితండ్రులు బాల్యం నుండే పిల్లలను ప్రోత్సాహించాలని. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి అవసరమైన శిక్షణ ఇవ్వడం ఎంతో అవసరం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మొహమ్మద్ తౌఫిక్,అర్జున్,దారుగుపల్లి నరేష్ శ్యామ్లెట్ పాండు,సలావుద్దీన్,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## సంకల్పంతో నడిచే నాయకుడు -సంతోష్ కుమార్ జన్మదినం స్ఫూర్తిదాయకంగా

**- సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించిన యాదవ సంఘం నేతలు**


**కోహెడ, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** కోహెడ యాదవ సంఘం మండల అధ్యక్షులు సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు కోహెడలోని గౌరవ అధ్యక్షుడు బండ వెంకట స్వామి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.అలాగే, స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ వంటివి పంపిణీ చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ, సంతోష్ కుమార్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతరం కృషి చేస్తూ, యాదవ సమాజ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుండటం ప్రశంసనీయం. హుస్నాబాద్ నియోజకవర్గంలో అనేక చైతన్య కార్యక్రమాల ద్వారా మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందారు. సంకల్పంతో నడిచే నాయకుడు అని పేర్కొన్నారు.సంతోష్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలో పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తూ, ఆయుష్షుతో జీవించాలని ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో అసర్ల ఎల్లయ్య, తమ్మడ బోయిన రాజయ్య, కాల్వల లక్ష్మన్, బండి శ్రీనివాస్, లెంకల సంపత్, గంగుల అభినందు, రాగుల మల్లేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు, గుర్రాల మహిపాల్ రెడ్డి, పొన్నాల సురేష్ సహా వందలాదిమంది యాదవ కులస్తులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

**- బిఆర్ఎస్ యువ నాయకుడు భాస్కర్**

**చేవెళ్ల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఈర్లపల్లి బిఆర్ఎస్ నాయకుడు కొల్లగళ్ల భాస్కర్ కోరారు. బుధవారం ఈర్లపల్లిగ్రామంలో విలేకరుల సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. కెసిఆర్ హయాంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించారని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు నిరంతర విద్యుత్, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతులకు రుణమాఫీ చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారన్నారు. హామీలను అమలు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు. ఏప్రిల్ 27 న వరంగల్ జిల్లాలో ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పీటీసిలు, గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అందరూ భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకులు సురేష్ గౌడ్, ఎండి మోదిన్, మాణిక్యం, రాజేష్ గౌడ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై ఈ నెల 30వరకు మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి

**సంగారెడ్డి , ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో భూ భారతి చట్టం పై అదనపు కలెక్టర్ మాధురి ( రెవెన్యూ)ఆర్డీవోలు, తాహసిల్దార్లతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో నోటీసు విధానాన్ని అమలు చేయాలని పక్కాగా ఉందన్నారు. కొనుగోలు, అమ్మకం దారునికి, మ్యుటేషన్ సందర్భంలో నోటీసు విధానాన్ని అమలు చేయాలన్నారు. నోటీసు అమలు చేశాక అభ్యంతరాలు ఉంటే పలువురి వాదనలు విని పోర్టల్ లో అప్లోడ్ చేసి పరిష్కరించాలన్నారు. భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ చట్టంపై ఈ నెల 30 వరకు మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని



అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్- 4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు.



## సంపూర్ణ పోషకాహారంతోనే పిల్లల్లో మానసిక ఎదుగుదల సాధ్యం..!

ఎంపిడీవో సుమతి

**నందిగామ, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** సంపూర్ణ పోషకాహారం అందిస్తేనే పిల్లల్లో మానసిక ఎదుగుదల సాధ్యమవుతుందని ఎంపిడీవో సుమతి అన్నారు. నందిగామ మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడీవో సుమతి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిల్లలకు కిశోర బాలికలకు సరైన పోషకాహారం అందిన వారిలో మానసిక శారీరక ఎదుగుదల అభివృద్ధి చెందేందేకు ప్రభుత్వం చేసిన ఈ కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## వాలయం అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారం అందిస్తాం..!

షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**నందిగామ, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):** కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో నూతన కమిటీ చైర్మెన్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిలుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి హాజరై దేవాలయం అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ అనిత రెడ్డి దేవాలయం కమిటీ సభ్యులు పద్మారెడ్డి, రమేష్, శంకర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో షామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపిపి శివ శంకర్ గౌడ్, జంగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.





చేవెళ్ల మున్సిపల్ పరిధిలో డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ వైద్య కళాశాలలో ఫ్రీ కాన్వకేషన్ డే కోసం మొదటి బ్యాచ్ 2019 విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా ఫోటో సెషన్ లో విద్యార్థులతో కలిసి పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, డీన్ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ జోహార్ రాణి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఏప్రిల్ ప్రజా జ్యోతి

## ఉద్యోగాల కోసం ఇంజనీరింగ్ విద్యపై బిఎంఎయు అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** హీరో గ్రూప్ కార్యక్రమం అయిన బిఎంఎల్ ముంజాల్ విశ్వవిద్యాలయం (బిఎంయు) ఆధ్వర్యంలో నగరంలో బుధవారం ఉదయం పాఠశాల ప్రిన్సిపాల్‌లతో 'ఇంకా లేని ఉద్యోగాల కోసం విద్యార్థులను సిద్ధం చేయడం' అనే అంశంపై అవగాహన కార్యక్రమం, సాయంత్రం బి.టెక్ తర్వాత అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు, కెరీర్ ఫలితాలను చర్చించడానికి విద్యార్థులు, తల్లిదండ్రులతో 'మీట్ ది డీన్' ముఖాముఖి కార్యక్రమం బిఎంయులోని స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ డీన్ డాక్టర్ మానిక్ కుమార్‌తో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా 'ఇంకా లేని ఉద్యోగాల కోసం విద్యార్థులను సిద్ధం చేయడం' అనే అంశంపై ఎంపిక చేసిన పాఠశాల ప్రిన్సిపాల్‌లతో ప్రత్యేకంగా సంభాషించారు. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్, గ్రీన్ టెక్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ఉద్యోగ మార్కెట్‌ను ఎలా పునర్నిర్మిస్తున్నాయో చర్చలో భాగంగా అన్వేషించారు. విద్యా వ్యవస్థలు తదనుగుణంగా అభివృద్ధి చెందాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెప్పారు. బిఎంయులోని దాదాపు 40 శాతం మంది విద్యార్థులు దక్షిణ భారతదేశం నుండి వచ్చారని, వీరిలోనూ గణనీయమైన సంఖ్యలో ఇంజనీరింగ్ విద్యార్థులు తెలంగాణ నుండి వచ్చారన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**కేశంపేట ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** కుటుంబ కలహాలతో పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన కేశంపేట మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన అయ్యవారి వేణు 32 (బ్రాహ్మణ కులం వృత్తి డ్రైవర్ ఇప్పలపల్లి గ్రామానికి చెందిన లత అనే అమ్మాయిని 8 సంవత్సరాల క్రితం ప్రేమించి ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు అతనికి ఇద్దరు కుమారులని తండ్రి నరసింహ చారి తెలిపారు అయితే కొన్ని రోజులుగా భార్యాభర్తలు ఇద్దరు గొడవ పడుతూ ఉండేవారని గొడవపడిన సమయంలో వేణు భార్య లత ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయి మరల ఆమెని ఇంటికి తిరిగి వస్తా ఉండేదని తెలిపారు ఇట్టి విషయంపై మనస్థాపానికి గురై న వేణు మద్యానికి బానిస అయ్యాడని తండ్రి పేర్కొన్నారు 15 తారీకు మంగళవారం రోజు రాత్రి 9:30 గంటల ప్రాంతంలో పురుగుల మందు తాగగా వెంటనే షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో డాక్టర్ల సలహా మేరకు వేణుని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ 16 తారీకు ఉదయం 5.30 గంటల ప్రాంతంలో మరణించినట్లు డాక్టర్లు తెలిపారు ఇట్టి విషయముపై తండ్రి నరసింహ చారి ఫిర్యాదు చేశారు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ నరహరి తెలిపారు

# పోషణ లోపాలను అరికట్టాలి





**-గర్భస్థ శిశువు నుంచి పోషకాహార లోపం రాకుండా చూడాలి**

**పోషణ పక్షం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , ఏప్రిల్ 16 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** చౌటకూరు మండలం, శివంపేట గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పోషణ పక్షం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా తన కుమార్తె తో హాజరయ్యారు. వివిధ పోషకాహార పదార్థాల తో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి, ఈ కార్యక్రమాన్నిజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ... గర్భవతులకు , బాలింతలకు, కిషోర్ బాలలకు పోషణ లోపం అరికట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. గర్భస్థ శిశువు నుండే ఏలాంటి పోషకాహార లోపాలు లేకుండా చూడాలన్నారు. గర్భం దాల్చిన మొదటి రోజు నుండి రెండు సంవత్సరాల వరకు అంటే వెయ్యి రోజులు మంచి పౌష్టిక ఆహారం తీసుకొని పలు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. పిల్లలకు బయట దొరికే జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలన్నారు. అంగన్వాడి సెంటర్లో వత్తిడి తగ్గేందుకు వ్యాయామాలు ,యోగాలు కూడా నేర్పించాలన్నారు. పౌష్టిక ఆహారం గురించి తల్లికి కుటుంబ సభ్యులకు పౌష్టికార ముఖ్య ఉద్దేశాన్ని అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నెలలో రెండవ శు క్రవారం, నాలుగో శుక్రవారం తల్లికి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ కల్పించాలన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే బిడ్డలు సైతం చాలా ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. కొంతమందిలో రక్తహీనత కలిగి ఉంటుందని దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రక్తహీనత రాకుండా ఉండాలంటే మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకున్న తల్లిదండ్రుల పిల్లలో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. 9 నెలలు తల్లి ఖచ్చితంగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం అంటే ఖరీదైన దుకాణాల్లో దొరికే వస్తువులు కావని, మన ఇంటి ఆవరణలో ఉండే ఆకుకూరలు ,పండ్లు, కూరగాయలు, సాంప్రదాయ చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉంటే డాక్టర్ సహాయంతో ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రసరించిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలని, పుట్టినరోజు నుండి బిడ్డకు ఒక సంవత్సరం వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లల్ని తక్కువ బరువు, తక్కువ ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి ఆ ఆ సమస్యల్ని పరిష్కరించాలన్నరూ. అంగన్వాడీలలో ప్రీ స్కూల్, కిట్టులు ఏర్పాటు చేయడం జరిగిందని దానిని పిల్లలకు పిల్లల తల్లిదండ్రులకు చూపించాలన్నారు. జిల్లాలో తీవ్ర పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి జిల్లాలో తీవ్ర పౌష్టికాహార లోపాన్ని జీరో స్థాయికి తీసుకురావాలన్నారు. అనంతరం పిల్లలు, గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులు, సిబ్బందితో కలిసి పోషణ లోపం అరికట్టాలను ప్రతిజ్ఞ చేశారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు చేశారు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రసరణ కార్యక్రమం కూడా జరిపించారు. సి పి డి సి ఎస్ సిబ్బంది చేసిన స్కిట్స్ అలరించాయి.

**వయోవృద్ధులను భారంతో కాదు ,బాధ్యతతో చూడాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు మాట్లాడుతూ ... ఈ మధ్యకాలంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి వాళ్ళ నానమ్మను గాంధీ హాస్పిటల్ లో వదిలేసి వచ్చారని ...ఇది మా దృష్టికి వచ్చింది ఇలాంటి సంఘటనలు ఉంటే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు.వయోవృద్ధుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయన్నారు. భారతదేశంలోని కుటుంబ వ్యవస్థ గతంలో అత్యంత ఉన్నత స్థితిలో వుండేదనీ. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యవస్థకు మంచి గుర్తింపు, ఆదరణ ఉండేదనీ..ఒకే కుటుంబంలో వందలాది సభ్యులతో అనగా, తాత ముత్తాతలు, వారి పిల్లలు, వారి పిల్లలు, ఇలా సుమారు మూడు తరాల వారు కలిసి ఒకే కుటుంబంగా కలిసి మెలిసి జీవనం సాగించే వారని గుర్తు చేశారు. ఉమ్మడి కుటుంబంలో తమ అనుభవంతో, అంతవరకు పెద్దరికం వహించిన వయోవృద్ధులు, కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై వీధిన పడ్డారనీ అంతవరకు కుటుంబానికి నాయకత్వం వహించి అన్ని విషయాలలో తమ అనుభవాన్ని, నేర్పునూ మిళితం చేసి తమ కుటుంబాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన ఈ పెద్దలు, సంపాదించే శక్తి లేకపోవడంతో, మిగతా కుటుంబ సభ్యులకు భారంగా అనిపిస్తున్నారని.

# జాతీయ రహదారిపై ఆక్రమిత కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు

- చేవెళ్ల టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక
- ఆక్రమిత షాపుల వల్ల రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం
- చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం
- జాతీయ రహదారిపై ఆక్రమిత కట్టడాల తీసివేత

**చేవెళ్ల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** జాతీయ రహదారిపై ఆక్రమిత కట్టడాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక హెచ్చరించారు.చేవెళ్ల మున్సిపల్ పరిధిలో చేవెళ్ల టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక వారి సిబ్బంది ట్రాఫిక్ సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో జాతీయ రహదారి వెంట ఉన్న అక్రమ కట్టడాలను షాపులను తీసివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోడ్డు ప్రక్కన షాపుల వల్ల వినియోగదారులు వారి వాహనాలు రోడ్డు మీద పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉందని అక్రమ షాపులను తొలగించామన్నారు. వాహనదారులు తమ వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేయకూడదని వాహనదారులు రాంగ్ రూట్లో వాహనాలు నడపొద్దు అని సూచించారు. జాతీయ రహదారిని ఆనుకొని ఎవరైనా షాపులు ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధికారులు చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడీ కార్యాలయం ముందు నిరసన, ధర్నా కార్యక్రమం

**కార్యకర్తలకు పిలుపునిచ్చిన బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** కేంద్రంలోని బీజేపి నరేంద్ర మోడీ రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ నేడు 17న హైదరాబాద్ ఈడి కార్యాలయం ముందు టీపీసీసీ అధ్యక్షతన అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కావున కూకట్ పల్లి నియోజకవర్గంలోని బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు , డివిజన్ మహిళా అధ్యక్షురాలు, అనుబంధ సంస్థల అధ్యక్షులు యువజన విభాగం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు, ఉదయం 9:30 కు మూసాపేట చౌరస్తాకు పెద్ద ఎత్తున తరలి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం అక్కడనుండి ఈడీ కార్యాలయానికి ర్యాలీగా తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. కావున పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**


**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి నియోజకవర్గానికి చెందిన మహిళలు వచ్చి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని గత పదేళ్ల కాలంలో మంచినీటికి ఎప్పుడు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిందెలతో ఏ విధంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందో ఇప్పుడు అలాగే ఉందని అంతేకాకుండా ప్రభుత్వం మంచినీరు సరఫరా చేయక, తమ బోరులు వేసుకుంటే అవి కూడా తీసుకెళ్లిపోయి అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని తాము ఎలా బతకాలని విలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు కనీసం మంచినీళ్లు కూడా అందనీయకుండా వారిపై ఈ విధంగా అక్రమంగా కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సబబు అని వారికి మంచినీరు ఇవ్వక వారు వేసుకున్న బోర్లను తీసుకెళ్లిపోయి మీరేమో నీళ్ల ట్యాంకులను బయటకు అమ్ముకుంటారని అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరంపర కొనసాగితే మంచినీటి సరఫరా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తుందని తక్షణమే ఇటువంటి చర్యలు ఉపసంహరించుకోవాలని ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.



# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో బండి రమేష్ పై వస్తున్న విమర్శలు న్యాయ సమ్మతమే కాదు

**ఎస్సీ ఎస్టీ సంఘం అధ్యక్షుడు, దళిత రత్న బాబ్జి కుమార్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ ఫోర్త్ ఫేస్ ప్రాంతం ఆసియా ఖండంలో అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ సంఘం అధ్యక్షుడు, దళిత రత్న బాబ్జి కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. దళిత రత్న అవార్డు గ్రహీతగా అంబేద్కర్ ఆశయాలపై నిబద్ధత కలిగిన వ్యక్తిగా కొన్ని విషయాలు స్పష్టంగా తెలపాలని విజ్ఞప్తి చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో బండి రమేష్ ఎంతోకాలంగా అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తరించేందుకు శ్రమిస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనూ ఆయన విగ్రహాల ఏర్పాటు కోసం కృషి చేసిన త్యాగాన్ని గుర్తించాలన్నారు. ఇటీవల బండి రమేష్ అంబేద్కర్ ను అవమానించారని కొన్ని వర్గాలు ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రతి విషయంలోనూ అంబేద్కర్ అభిమానులను చీల్చేలా కుట్రపూరితంగా వ్యవహరించడం మనం గుర్తించాల్సిన విషయం. బండి రమేష్ పాత్రను విమర్శించడం అన్యాయమని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాను. కూకట్ పల్లి నియోజకవర్గంలో బండి రమేష్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న వ్యక్తి. అటువంటి వ్యక్తి అంబేద్కర్ ని అవమానించారు అంటే నేను ఒప్పుకోను. ఎందుకంటే మన హక్కులు, స్వేచ్ఛ, స్వతంత్రం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందుటెండలో బండి రమేష్ చేస్తున్న కృషి అభినందనీయం.అంబేద్కర్ విధానాలను, ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న వ్యక్తి బండి రమేష్ నేను



కూకట్ పల్లి అంబేద్కర్ అభిమానులను, దళిత నాయకులను వివరణ కోరగా, వారు అన్నది ఏమిటంటే బండి రమేష్ ఊరేగింపుగా వెళ్లారని ప్రచారం చేస్తున్నారు. అది వాస్తవం కాదు. మన దళిత సంఘ నాయకులు వారిని కూర్చోమన్నారు. పైగా వారు తెలియజేసింది ఏమిటంటే వెనక పక్క ఫోటో ఉన్న విషయాన్ని బండి రమేష్ గుర్తించలేదు. ఫోటో ఉన్న విషయాన్ని తెలియజేయగా పక్కకు జరిగి ఆ చిత్రపటానికి వారు గౌరవించి పక్కకు జరగటం జరిగింది. ఇంతగా మన అంబేద్కర్ ని అభిమానించే బండి రమేష్ పై నిందించటం తగదు. ప్రతిసారి కించపరచడం మనకు తగదన్నారు.

# చేవెళ్ల ఎం జి ఫుడ్ కోర్ట్ లో కుళ్లిన చికెన్

**- మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీ**

**- ఫుడ్ కోర్ట్ కు 5 వేలు జరిమానా విధించిన అధికారులు**

**చేవెళ్ల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** హోటల్ రెస్టారెంట్ లలో వడ్డిస్తున్న చికెన్ ను చూస్తే శరీరం జలదరిస్తున్నది. చికెన్ కు కోటింగ్ వేసి ఫ్రిజ్ లో నిల్వ ఉంచి వేడి చేసి విక్రయిస్తున్న వైనం చేవెళ్ల ఎంజి ఫుడ్ కోర్టులో మున్సిపల్ అధికారి రాఘవేందర్ తనిఖీలో బుధవారం వెలుగులోకి వచ్చింది. ఎంజి ఫుడ్ కోర్టులో కుళ్ళిన గుడ్లు పాచిపోయిన చికెన్ తో ఏదేచగ వ్యాపారం చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ అధికారులు ఎంజి ఫుడ్ కోర్ట్ లో తనిఖీలు నిర్వహించగా నిల్వ ఉన్న చికెన్ గుడ్లను చూసి షాక్ తిన్నారు. వంటశాలలో శానిటేషన్ సరిగా లేకపోవడంతో యాజమాన్యంపై మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు ఎంజి ఫుడ్ కోర్ట్ కు 5 వేలు జరిమాన విధించారు. మున్సిపల్ పరిధిలో హోటల్ యాజమాన్యలు నాణ్యమైన ఆహారం వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# సిల్వర్ డెల్ స్కూల్లో ఉచిత మెడికల్ క్యాంప్

**చేవెళ్ల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):**చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఉచితంగా మెడికల్ చెకప్ లు నిర్వహించి, ఉచితంగా మందులను అందించారు. జనరల్ చెకప్ మరియు పెడియాట్రిక్స్ సేవలు నిర్విరామంగా ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు వరకు అందించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకున్నారు. సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాల కరస్పాండెంట్ మోహన్ చారి ప్రిన్సిపల్ సునీత రెడ్డి మాట్లాడుతూ...పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రత శారీరక మరియు మానసిక అభివృద్ధికి సోపానాలని హితవుపిచ్చారు. విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడంలో సిల్వర్ డేల్ పాఠశాల ఎల్లప్పుడూ మొదటి స్థానంలో ఉంటుందని ప్రిన్సిపల్ సునీత రెడ్డి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోడి సుజీత్ కుమార్ పీడియాట్రిషియన్ , డాక్టర్ గౌతం డాక్టర్ శ్రీజ, డాక్టర్ ముక్కసిర్ జనరల్ ఫిజిషియన్ మరియు హాస్పిటల్ సిబ్బంది, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లితండ్రులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారుపాల్గొన్నారు.






## పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



**రాయికోడ్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) బీ** రాయికోడ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శ్రీ పారితోష్ పంకాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించారు. ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ నందు నమోదు చేయాలని ఫిర్యాదుదారులతో గౌరవంగా మర్యాదగా నడుచుకుంటూ వారికి పోలీసు సేవల పట్ల నమ్మకం కలిగేలా త్వరి తగతిన ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, స్వాధీనం చేసుకున్న వాహనాలు ఇతర సామాగ్రి పరిశీలించారు. రౌడీషీటర్స్ పై, ల్యాండ్ రాబర్స్ పై నిఘా ఉంచాలి. ఇలాంటి వారి నుండి ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు ఫిర్యాదులు వస్తే వ్యక్తులు ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, సైబర్ ఫ్రాడ్స్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నైట్ బీట్, పెట్రోలింగ్ అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్ హెచ్ ఓ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, ఎస్సైలు నారాయణ తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**బషీరాబాద్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం వాల్యా నాయక్ తండకు చెందిన శంకర్ నాయక్ కుమారుడు బాలు వివాహానికి బుధవారం రోజు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలోబి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి (రాజు పటేల్) మాజీ ఎంపీటీసీ రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాసరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, రవి, శ్రీకాంత్, వినోద్, శ్రీనివాస్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# భూకబ్జా కేసులో చేవెళ్ల పిఎస్ కు జీవన్ రెడ్డి హాజరు

**- రెండు గంటలు విచారించిన సిఐ భూపాల్ శ్రీధర్**

**చేవెళ్ల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** భూ కబ్జా ఆరోపణ కేసు విషయంలో బిఆర్ఎస్ ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో బుధవారం విచారణకు హాజరయ్యారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఐ భూపాల్ శ్రీధర్ సమక్షంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల పాటు విచారించారు. చేవెళ్ల మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 32, 37, 38 సామ దామోదర్ రెడ్డి కి సంబంధించిన 14.30 ఎకరాల భూమి విషయంలో 2024 మే 28న కేసు నమోదు అయింది. కమర్షియల్ కు సంబంధించిన ప్లాట్లు, భూమి చూపించి ఎం ఓ యు చేయించుకొని డబ్బులు ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే తో పాటు భార్య రజిత, తల్లి రామాభాయి లపై కేసు పెట్టరు.అంతేకాకుండా తమ సొంత భూమి లోకి రానివ్వకుండా బెదిరించారని, అక్కడ ఉన్న గుడిలో పూజలు చేయించకుండా తమపై దాడులు చేయించాడని చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసులో తల్లికి, భార్యకు బెయిల్ రాగా జీవన్ రెడ్డికి బెయిల్ రాలేదు. దీంతో జీవన్ రెడ్డి సుప్రీంకోర్టు లో అప్పీల్ చేయడంతో పోలీసులకు సహకరించాలని ఆర్డర్ ఇవ్వడం ఇచ్చారు. ఈ నెల 13న చేవెళ్ల పోలీసులు నోటీసు ఇవ్వడంతో బుధవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ కు హాజరయ్యాడు. కేసుకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పినట్లు తెలిపారు.




భూమి ఎప్పుడు కొన్నారు. ఎన్ని ఎకరాలు కొనుగోలు చేశారు. ఎన్ని ఎకరాలు ఎంతమంది పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. భూమి కొనుగోలులో ఇంకెవరైనా ఉన్నారా... ఎకరానికి ఎంత చొప్పున చెల్లించారని ప్రశ్నించారు. రెండున్నర గంటల పాటు సుదీర్ఘంగా విచారణ జరిగింది. అనంతరం బయటకు వచ్చాక విలేకరులు అడిగిన ప్రశ్నలకు జీవన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమ కేసులు బనయిస్తున్నారని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ

**-అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు**

**-తీరనున్న నీటి సమస్య**

**-ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**ప్రజాజ్యోతి 16 ఏప్రిల్ కల్హేర్ :** ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎంపీడీవో, మున్సిపల్ మరియు హౌజింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 18 వరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలు నమోదు చేసి 21న తుది జాబితా తయారు చేయాలన్నారు. ఇంటి స్థలం ఉండి జాబితాలో పేరున్న వారికి మొదటి అవకాశం కల్పించబడునని, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలలకు మరియు పూరిగుడిసెలో నివాసం ఉంటున్నవారికి మొదటి విడతలో అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంచార్జీ మంత్రి సహకారంతో అదనంగా 20 శాతం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ప్రతి ఆర్థిక సంవత్సరం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు 400 ఎస్.ఎఫ్.టి స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని దానిని 600 ఎస్.ఎఫ్.టి పెంచడం జరిగిందన్నారు. ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేసిన గ్రామాలలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు మొదటి విడతగా రూ.లక్ష డబ్బులు నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అధికారులు, ఇందిరమ్మ కమిటీ తయారుచేసిన జాబితాలో పేర్లు ఉన్నవారికి మాత్రమే నిర్మాణాన్ని బట్టి బిల్లులు ఇవ్వడం జరుగుతుందని అలా కాకుండా ఇంతకుముందు ఇంటి నిర్మాణం చేసుకొని అటువంటి ఇంటికి బిల్లులు ఇవ్వమంటే కుదరదన్నారు. అటువంటి ఇళ్ల గురించి తర్వాత ఆలోచిస్తామన్నారు. మంజూరు అయిన వాటిని కూడా ఇందిరమ్మ కమిటీ ద్వారా ఎంపిడిఓలు, జిల్లా అధికారి, ప్రత్యేక అధికారులు మరొక్కసారి విచారణ చేసిన తర్వాతే లబ్దిదారులకు అందజేయబడుతాయన్నారు. అవినీతికి తావు లేకుండా అర్హులకే అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నీటి ఎద్దడి నివారణకు 25 రోజుల్లో సమీక్షించి రూ. 70 లక్షల ద్వారా డెడికేటెడ్ లైన్ గౌర్రెక్కల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు నాణ్యత లేని పైప్ లైన్ వేయడం ద్వారా నీటి సమస్య తీవ్రమైందన్నారు. గూడూర్, బోరంచ, పోచారం వద్ద 75 హెచ్.పి మోటర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. వీటి కోసం ప్రత్యేకంగా మోటర్లు నిర్మించాలని దీనికి మూడు నెలలు గడువు పడుతుందని చెప్పడంతో ప్రత్యేకంగా మోటర్ నిర్మాణ కంపెనీల యజమాన్యంతో మాట్లాడి 15 రోజుల్లో మోటార్ నిర్మాణం చేసి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మోటార్ల ఏర్పాటుతో నారాయణఖేడ్ నియోజకవర్గంలో నీటి ఎద్దటి నివారణ పూర్తిస్థాయిలో జరుగుతుందన్నారు. 10 సంవత్సరాలుగా నీటి ఎద్దడి ఉన్న గునుకులకుంట గ్రామంలో 10 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ మంజూరు చేసి నీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. షాపూర్, బోరంచ ఎత్తిపోతల పథకం వద్ద రూ. 3 కోట్లతో మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా 30 గ్రామాలకు కంగ్టి మండలానికి నీటి సరఫరా జరుగుతుందన్నారు. స్పెషల్ ఫండ్ జిల్లా కలెక్టర్ రూ. కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నీటి ట్యాంకర్ల ద్వారా మున్సిపాలిటీలో నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, నీటి ఎద్దటి నివారణకు నిధులు మంజూరు చేసిన ఇంచార్జీ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, నాయకులు వినోద్ పాటిల్, పండరి రెడ్డి, దిగంబర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్,ఆయా మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల పైకప్పు పెచ్చులూడి విద్యార్థిని తీవ్ర గాయాలు,

**ధారూర్ ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మున్నూరు సోమారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న శిరీషపై (6సంవత్సరాలు) పాఠశాల పై కప్పు పెచ్చులూడి అమ్మాయి తలపై,చెవికి కాళ్లకు తగిలి గాయాలయ్యాయి. సకాలంలో స్పందించిన పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులతో కలిసి వికారాబాద్ లోని మా శారద హాస్పిటల్‌కు తరలించగా,డాక్టర్ రాజశేఖర్ బాలికకు చికిత్సను అందిస్తున్నారు.సమాచారం తెలుసుకున్న వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకదేవి ఆస్పత్రికి వెళ్లి విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించారు.ఇలాంటి పెచ్చులుడుతున్న పాఠశాల గదులను కూల్చి వేసి వెంటనే కొత్త భవాని నిర్మించే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఇలాంటి ఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గురుకుల పాఠశాలకు ఎంపికైన నవీన ఆదర్శ ప్లే అండ్ హైస్కూల్ విద్యార్థులు:

**కొడంగల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్ :** ఐదో తరగతి గురుకుల పాఠశాలకు ఎంపికైన నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ విద్యార్థులు మొదటి విడత ఫలితాల్లో నాలుగో తరగతి కి చెందిన. దివ్యశ్రీ, ,సాయి అనుదీప్, గౌతమ్, తరుణ్, వరలక్ష్మి,. ఆరో తరగతి గురుకుల పాఠశాలకు ఎంపికైన ఐదో తరగతి విద్యార్థులు.. శ్రీవల్లి, వైష్ణవి, వర్షిత్, సందీప్ గౌడ్, వరుణ్, మనోజ్, శ్రావణ్, వీరికి పాఠశాల ఫౌండర్ డి లక్ష్మివెంకటయ్య, ప్రిన్సిపల్ డి వి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సన, ప్రభాకర్, సునీత, నాజియా, అరుణ జ్యోతి, సంగీత, అతిక్, అరుణ, గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులకు, స్వీట్లు పంచి అభినందించారు..



# షెడ్యూల్ కులాల మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి ఎనుముల తిరుపతిరెడ్డి

**కొడంగల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్ ::** శిక్షణ పూర్తి చేసుకున్న 105 మంది మహిళలకు కుట్టు మిషన్లు సర్టిఫికెట్ల పంపిణీ షెడ్యూలు కులాల మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.బుధవారం కొడంగల్ ,దుద్యాల సంబంధించిన 105 మంది షెడ్యూల్ కులాల మహిళలకు కుట్టు మిషన్లు ,సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.మూడు నెలల పాటు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ఆధారంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ,సర్టిఫికెట్లను అందజేశారు కొడంగల్ కాడ కార్యాలయం ఆవరణం ,దుద్యాల రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు .ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు .ముఖ్యంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి సాధించేందుకు ప్రత్యేక పథకాల ద్వారా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు .ప్రస్తుత ఆధునిక సమాజంలో ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో విరివిగా ఉపాధి ,స్వయం ఉపాధి మార్గాలు అనేకం ఉన్నాయన్నారు ఆ దిశగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు నూతన ఆలోచనలతో వృద్ధి సాధించాలని కోరారు.గృహిణులుగా ఉన్న మహిళలకు ఇలాంటి శిక్షణ పొంది వారి ఆదాయాన్ని రెట్టింపు చేసుకునే అవకాశం ఉందన్నారు .ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు బీసీ, ఎస్టీ, మైనారిటీకులాల వారి కూడా నిర్వహించి వారి ఆర్థిక



అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక దృష్టి సాధిస్తారని ఆయన తెలిపారు.వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పథకాలను సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసెస్ ,మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్లు రాజేశ్వర్ రెడ్డి ,విజయ్ కుమార్ స్థానిక మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ , ఎంపీడీవో ఉషశ్రీ , తాసిల్దార్ విజయ్ కుమార్ కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందవరం ప్రశాంత్ గుప్తా , యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ పుష్పం రాజు, ఎండి యూసుఫ్ , ఎస్ ఎస్ కె నయీమ్ శేఖర్ , మెరుగు వెంకటయ్య ,సర్పంచ్ కాజా ,ఎల్లప్ప స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి ,మాణిక్లాల్ ,సాయప్ప ,వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు

# జిల్లా లో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు..

**పరిగి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మఇండ్ల ను పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి తో కలిసి పరిగి నియోజకవర్గం సుల్తాన్ పూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా పరిగి మండల తహసీల్దారు కార్యాలయంలో ప్రజల నుండి పలు విజ్ఞాపనలను స్వీకరించారు. పరిగి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని సమస్యలన్నింటిని ప్రభుత్వానికి నివేదిస్తామని వారు తెలిపారు. ముఖ్యంగా పరిగి నియోజకవర్గ సమస్యలను తశలవారీగా పరిష్కరించేందుకు శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి సహకారంతో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కలిసి తహసిల్దారు కార్యాలయ ఆవరణలో ఉన్న 100 సంవత్సరాల పైబడిన పురాతన భవనాలను పరిశీలించారు. వీటి స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి లేదా ప్రభుత్వ ఆస్తుల సక్రమ వినియోగానికి చర్యలు తీసుకున్నందుకు పూర్తి వివరాలతో సర్వే నంబర్ మ్యాపులతో కూడిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ



సందర్భంగా బిసి వసతి గృహాన్ని పరిశీలించి, బియ్యము నాణ్యత ను పరిశీలించారు. మెనూ ప్రాకారమ భోజనం పెట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరము ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉన్న మహిళా శక్తి క్యాంటీన్ ను అలాగే నిర్మాణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సందర్శించారు. బెస్మెంట్ నిర్మాణానికై ఒక లక్ష రూపాయల చెక్కును ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గం మాల లక్ష్మి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్టింగ్ చైర్మెన్ పరుశు రామ్ రెడ్డి, తహసిల్దార్ ఆనందరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యం లో అంబేద్కర్ చిత్రపటాల బహుకరణ



**తొగుట ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి ):** అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యం లో తొగుట మండలం లోని వెంకట్రావుపేట్ గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రాల్లో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలను యూత్ సభ్యులు అందజేశారు.జ్ఞానానికి ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ విగ్రహాలు,చిత్రపటాలు పిల్లలకు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయని, పిల్లలను చిన్నప్పటి నుండే చదువుల్లో నిష్ణాతులుగా తీర్చి దిద్దాలని అంగన్వాడీ టీచర్లకు ప్రధాన కార్యదర్శి పోతరాజు స్వామి సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుతారి రవీందర్, అంగన్వాడీ టీచర్లు స్వప్న, వీణ, జ్యోతి,యూత్ సభ్యులు పాల్గొన్నారు



## ప్రతి పేదవాడు సన్న బియ్యంతో 3 పూటలా కడుపు నిండా తినాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**తొగుట ఏప్రిల్16( ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని ఓ నీరుపేద కుటంబంతో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ శ్రేణులతో కలిసి సన్నబియ్యం తో చేసిన భోజనాన్ని తిన్నారు. కుటంబానికి చెందిన ఆ తల్లి మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వలను చూసాను కానీ నేటి ప్రజా ప్రభుత్వం మా పేదవారి గురించి ఆలోచించి సన్నబియ్యం పథకం తేవడం చాలా సంతోషంగా భవిస్తున్నాను. పోయి మీద సన్నబియ్యం, పోయి కింద సబ్సిడీ సిలెండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఉచిత బస్ ప్రయాణం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి నాడు నేడు కాంగ్రెస్ తోనే సాధ్యం నిరుపేదల కోసం పని చేయడం. రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి మేము ఎల్లవేళలా తోడు ఉంటాం అని. డబ్బులతో గెలిచినా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నేటి ప్రజా ప్రభుత్వాన్ని పడగొడతాననడం చాలా సిగ్గు చేటు పేదవారి కోసం పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక లేని అపోహాలు సృష్టించడం సరికాదు ఎమ్మెల్యే దుబ్బాక ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. భోజనం చేసిన అనంతరం ఆ పేద తల్లికి చిరు కానుకగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చీర పెట్టి ఆశీర్వాదం తీసుకున్నాడు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీలు గాంధారి లత నరేందర్ రెడ్డి, గంట రవీందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సీనియర్ నాయకులు పాగల కొండల్ రెడ్డి, మల్లారెడ్డి, నిరంజన్ రెడ్డి, సిద్ధి శ్రీనాకర్ రెడ్డి, పంది రాజు, ఓలపు నారాయణ, దేవునూరి పోచయ్య,ఎన్నం భూపాల్ రెడ్డి, బషీర్, జీడిపల్లి స్వామి, ఆన్సర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, ప్రశాంత్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు..

## యువత స్వయం ఉపాధి పొందాలి

**జగదేవపూర్: ఏప్రిల్16(ప్రజాజ్యోతి)** యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం హర్షనీయమని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో తుర్కపల్లి అరుణ్ ఛాయ్ బంక్ కేఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులు ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలని సూచించారు. స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు కొంపల్లి కరుణాకర్, యాదవ రెడ్డి, లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, మునీర్, ముదిరాజ్ మండల అధ్యక్షులు రాజు, కొంపల్లి శ్రీనివాస్, కొండ పోచమ్మ మాజీ డైరెక్టర్ దాచారం కనకయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అధ్యక్షులు నర్సింహా రెడ్డి, అమర రాము, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ భాస్కర్ ఉప సర్పంచ్ బింగి మల్లేశం, మచ్చ మహేష్ కుమార్, గడ్డం కనకయ్య, దాచారం బాల్ నర్సయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న మాటంటే ఉలుకెందుకో

**ఎమ్మెల్యే ను విమర్శిస్తే సహించేది లేదు**

**-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

**తొగుట ఏప్రిల్16( ప్రజా జ్యోతి ):** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ఎన్నికలు ఎప్పుడు వొచ్చినా బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం ఖాయమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. తొగుట లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి విలేఖరుల సమావేశం మాట్లాడారు..కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువు కాటకాలు ఏర్పడ్డాయని, రియల్ ఎస్టేట్, పారిశ్రామిక రంగం అదోగతి పాలయిందన్నారు.. ఎక్కడికి పోయినా కెసిఆర్ హయాంలో సంతోషం గా ఉన్నామని, ఈ ప్రభుత్వం పడిపోవాలని కోరుకుంటున్నారని, అవసరం అయితే సహకారం అందిస్తామని పారిశ్రామిక వేత్తలు, రియల్టర్లు అంటున్నారని ఎమ్మెల్యే మాట్లాడటం జరిగిందన్నారు.. దానికి ఎమ్మెల్యే లను కొనుగోలు చేస్తామని మాట్లాడినట్లు కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటన్నారు..ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, 6గ్యారంటీ లు, 420 హామీలు అమలు చేయడం లేదన్నారు.. ఉన్నది ఉన్నట్టుగా బోలా గా మాట్లాడటం దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి నైజమన్నారు. దుబ్బాకకు స్కిల్ యూనివర్సిటీ, సమీకృత హాస్టల్ కు సీఎం మంజూరు ఇచ్చినందుకు నిజాయితీ గా ధన్యవాదములు తెలపడం జరిగిందన్నారు. రెండు సార్లు డిపాజిట్ కోల్పోయిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరిస్థితి దిష్టి బొమ్మ లు దహనం చేసే వరకు దిగజారి పోయిందన్నారు..ప్రజాస్వామ్యం గురుంచి మాట్లాడే శ్రీనివాస్ రెడ్డి ఏ హోదాలో కొబ్బరికాయ లు కొడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు.. ప్రజాస్వామ్యం గురించి ఓటుకు నోటు కేసులో అడ్డంగా బుక్కయిన రేవంత్ రెడ్డి, ప్రోటోకాల్ ఉల్లాంఘిస్తున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు.. ఎమ్మెల్యే గా ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాదిస్తే ఓర్వలేక పైసలిస్తే దున్నపోతు ను గెలిపిస్తారు అనడం దుబ్బాక నియోజకవర్గ ఓటర్లను అవమానించడమే అవుతుందని, వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు.. తండ్రి పేరు చెప్పుకొని ప్రభాకర్ రెడ్డి రాజకీయాల్లోకి రాలేదని, రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎవరు చేస్తున్నారో ప్రజలకు తెలుసన్నారు.. ఎం కోల్పోయామో తెలంగాణ ప్రజలు గ్రహించారని, వరంగల్ సభ కోసం ఎదురు చూస్తున్నారన్నారు..మా ప్రభుత్వం కు డోఖా లేదని మాట్లాడే మీరు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎందుకు గుంజుకున్నారని ఆయన ప్రశ్నించారు. రాష్టం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా, దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏందో ప్రజలకు తెలుసన్నారు.. చెరుకు శ్రీనివాస్ రెడ్డి బ్లడ్ లోనే ఓటమి ఉందన్నారు.. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ని విమర్శిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.. మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు సుతారి రమేష్ లు మాట్లాడుతూ కిసాన్ భవన్ పేరిట, అనాధ ఆశ్రమం పేరిట చందాలు వసూలు చేసిన ఘనత శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు.. ప్రభాకరన్న మాటలతో కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు.. ఒకవైపు మా ప్రభుత్వంకు డోకా లేదని మాట్లాడుతూనే ప్రభాకరన్న వాఖ్యలపై పీసీసీ చీఫ్, మంత్రులు ఎందుకు స్పందిస్తున్నారో చెప్పాలన్నారు.. ప్రధాన మంత్రి మోదీ నుండి మొదలు కొని సామాన్య ప్రజల వరకు మీ పాలనను ఈసడించుకుంటున్నారన్నారు..కార్యక్రమం లో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు కంది రాంరెడ్డి, బిక్కునూరి శ్రీశైలం, నందారం నరేందర్ గౌడ్, మంగ నర్సింలు, చెరుకు లక్ష్మా రెడ్డి, సిలివేరు శ్రీనివాస్ గౌడ్, బోయిని శ్రీనివాస్, నీల రాజయ్య, ,పబ్బతి వెంకట్ రెడ్డి, కొల కనకయ్య, అనిల్, మంగ యాదగిరి, ఐలయ్య, కిరణ్ కుమార్ రెడ్డి,, కొల శ్రీనివాస్ గౌడ్, సంతోష్, చెన్నారెడ్డి,ఆంజనేయులు, స్వామి, శ్రీనివాస్, బాలు, పిట్ల వెంకటయ్య, చిక్కుడు రమేష్, మధుసూదన్ రెడ్డి, కొమ్ము రాజశేఖర్, పర్శరాములు, గణేష్, అజాం, రాంబాబు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**చేర్యాల ఎస్ఐ నీరేష్**

**చేర్యాల ప్రజాజ్యోతి :** పట్టణంలోని పెద్దమ్మగడ్డ వద్ద బుధవారం ఎస్ఐ నీరేష్ ఆధ్వర్యంలో వాహనాలను పోలీసులు విస్తృతంగా తనిఖీ చేశారు. రహదారి నుండి రాకపోకలు సాగిస్తున్న ప్రతి వాహనాన్ని నిలిపి, డ్రైవర్లను బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నీరేష్ మాట్లాడుతూ..కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనాలు నడప రాదని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ ఎవరు డ్రైవింగ్ చేయకూడదన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన ఎంఈఓ సురేష్

**మల్దకల్/గద్వాల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికొన్నత,ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి సురేష్ ఆధ్వర్యంలో బుధవారం ప్రధానోపాధ్యాయులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మండల నోడల్ అధికారి నరేష్, ప్రధానోపాధ్యాయుల నుండి మండలంలోని టైలర్స్‌కు ఏకరూప దుస్తుల పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, మండల నోడల్ ఆఫీసర్ నరేష్, ప్రధానోపాధ్యాయులు,ఏపీఎం నరహరి,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత,సీసీలు మండల టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సంగం బండ షట్టర్ల నిర్వహణలో ప్రభుత్వం ఘోర వైఫల్యం

- నీటి లీకేజీ తోనే 30వేల ఎకరాల్లో ఎండిన వరి పంటలు
- లష్కర్లు లేక అస్తవ్యస్తంగా నిర్వహణ



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా మఖ్తల్ మండలంలోని సంగంబండ వద్ద నిర్మించిన చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద ప్రాజెక్టు షట్టర్ల నిర్వహణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, దీంతో ప్రాజెక్టులోని సాగు నీరంతా లీకేజీల రూపంలో వృధాగా వెళ్లి దాదాపు 30వేల ఎకరాల్లో వరి పంట పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టుకు అమర్చిన మొత్తం 10 షట్టర్లలో ఐదు షట్టర్లు బ్రేక్ డౌన్ అయ్యాయని ఆయన అన్నారు. మిగతా 5 షట్టర్లల్లో మూడు షట్టర్లలో నుంచి నీరంతా లీకేజీ రూపంలో దిగువకు వృధాగా పోతుందని ఆయన అన్నారు. ప్రాజెక్టు వద్ద నీటిని విడుదల చేసేందుకు లష్కర్లను సైతం నియమించకపోవడంతో నిర్వహణ ఘోరంగా మారిందన్నారు. దీంతో ఈ ప్రాజెక్టునే నమ్ముకొని పంటలను సాగుచేసిన మక్తల్, మాగనూరు, నర్వ, కృష్ణ మండలాల్లోని రైతులు సాగు నీరందక అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ నాలుగు మండలాల్లోని దాదాపు 30 వేల ఎకరాల్లో సాగునీరు అందక రైతులు సాగుచేసిన వరి పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. దీంతో రైతులకు రూ.లక్షల్లో నష్టం వాటిల్లిందన్నారు. ఈ దుస్థితికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటి పరిస్థితికి ప్రభుత్వం మేల్కొని తక్షణమే సంగం బండ షట్టర్ల ను మరమ్మతు చేసి రాబోయే వర్షాకాలం సీజన్లోనైనా నీరు వృధాగా పోకుండా అరికట్టి రైతులను కాపాడాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రాజెక్టు వద్ద ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## మంత్రి పర్యటనకు భారీ బందోబస్తు:మద్దూర్ ఎస్సై విజయకుమార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామానికి భూభారతి రెవెన్యూ చట్టం ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వస్తున్నారు. మంత్రి పర్యటనకు అన్ని విధాల కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కోస్గి సిఐ సైదులు,మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.వారు బుధవారం రోజు నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు స్థలాన్ని సందర్శించి,పోలీసులకు తగు సూచనలు చేశారు.అనంతరం ఖాజీపూర్ గ్రామాన్ని పరిశీలించారు.



# 100 పడకల ఆసుపత్రిని వినియోగంలోకి తేవాలి

- పేరుకు మాత్రమే 100 పడకల ఆసుపత్రి
- బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆస్పత్రి ప్రారంభించారు
- కానీ ఇంతవరకు ఒక్కరికి కూడా వైద్యం చేసినా దాఖలు లేవు
- అవసరమైన వైద్య సిబ్బంది పరికరాలను ఏర్పాటు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 16:** అలంపూర్ నియోజకవర్గం ఆలంపూర్ చౌరస్తాలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని వినియోగంలోకి తేవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఐఎం గద్వాల్ జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం అల్లంపూర్ చౌరస్తాలో ప్రభుత్వం నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఆయన పరిశీలించి ధర్నా నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతూ కావాలని నాయకుల రాజకీయ ప్రయోజనాల కోసం ఆసుపత్రిని వినియోగంలోకి తేవడం లేదని,ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒకసారి ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ ప్రారంభించిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని దీంతో నియోజకవర్గ ప్రజానీకం వైద్యం కోసం పక్క రాష్ట్రంపై ఆధారపడి వేల రూపాయలు నష్టపోతున్నారని కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఆసుపత్రి శిథిలా వ్యవస్థకు చేరుకున్నదని ప్రధాన రహదారికి కూతవేటు దూరంలో ఉన్న ప్రజల ప్రాణాలు కాపాడలేకపోతున్నదని ఆస్పత్రిలో అన్ని వసతులు కల్పించి వినియోగం లమలోకి తేవాలని,ఆసుపత్రి కి కాపలాగా ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి సిబ్బందికి గత ఎనిమిది నెలల నుండి జీతాలు చెల్లించడం లేదని ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పోరాటం చేస్తామని హెచ్చరించారు ధర్నా నిర్వహించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు,ఈ కార్యక్రమంలో జీకే ఈదన్న, పరంజ్యోతి, మండల నాయకుడు ఎం, వెంకటేశ్వర్లు ధర్నాలో పాల్గొన్నారు శేషన్న అనిల్ దేవన్న మహేష్ శివప్రసాద్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలు పరిశీలించారు.ధాన్యం కొనుగోలు ప్రారంభమైనప్పటి నుంచి ఇంత వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారని నిర్వాహకులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో తేమ కొలిచే యంత్రంతో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని ఆమె ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యంను టాగ్ చేసిన మిల్లు కు రవాణా చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం తేమ శాతం పరిశీలించి రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం కు తూర్పార పట్టి, ఆర పోసి,తాలు,మట్టి లేని నాణ్యత ప్రమణాల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.అకాల వర్షాలు కురుస్తున్న%శీ%దున రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం శుభ్రం చేయుటకు ప్యాడీ క్లీనర్,టార్పా లిన్ లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.అనంతరం కలెక్టర్ పల్లె గడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి అక్కడి నిర్వాహకులకు వరి కొనుగోలుకు సంబంధించి తగిన సలహాలు,సూచనలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్,తహాసిల్దార్,రెవెన్యూ, సింగిల్ విండో అధికారులు, పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న ఆకులపెంటయ్య



**కొల్చారం, మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 16:** ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాలు మహనీయుల జయంతుల ఉత్సవాల సందర్భంగా 2025 అవార్డులను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా దళితరత్న అవార్డుకు దళిత జర్నలిస్టు ఆకులపెంటయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా బుధవారం హైదరాబాదులో దళిత రత్న అవార్డును అందుకున్నారు. దళితులను ఐక్యం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన ఆకులపెంటయ్య కు దళిత రత్న అవార్డు రావడం అభినందనీయ మని పలువురు దళితులు కొనియాడారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డుగ్రహీత ఆకులపెంటయ్య మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దళిత జర్నలిస్టులను ఐక్యం చేయడం, వారి హక్కులను సాధించడమే తమ ధ్యేయమన్నారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. దీంతో ఆయన ప్రభుత్వానికి, జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, దళిత సంఘాల నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.




# కూచుకుళ్ల ఫౌండేషన్ ద్వార విద్యార్థులకు గ్రీన్ బోర్డ్స్ పంపిణీ



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** బిజినపల్లి మండల కేంద్రం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు గత నెలలో నూతన డైట్ ప్లాన్ ను ప్రారంభించడానికి వెళ్ళిన ఎమ్మెల్యే గారికి అక్కడ ఉన్న విద్యార్థులు మాకు,గ్రీన్ బోర్డ్ లు లేవని చెప్పడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి బుధవారం కూచుకుళ్ల ఫౌండేషన్ తరుపున విద్యార్థులకు గ్రీన్ బోర్డ్స్ అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ప్రిన్సుల్, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లితండ్రులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాల్ రైటింగ్ రాసిన చిట్టెం రాంమోహన్ రెడ్డి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** వరంగల్ లో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ముమ్మరంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మఖ్తల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార హోరు కొనసాగుతోంది. మఖ్తల్ నియోజకవర్గం ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీ, నర్వ, కృష్ణా, మాగనూర్ మండల కేంద్రాల్లో వాల్ రైటింగ్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. బుధవారం మఖ్తల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి స్వయంగా గోడలపై వాల్ రైటింగ్ చేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని వరంగల్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి. మక్తల్ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు పి నరసింహా గౌడ్కే రాజేష్ గౌడ్ కొత్త శ్రీనివాస్ గుప్తా చిన్న మాలనూరు మండలం పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి మఖ్తల్ పట్టణ పార్టీ హనుమంతు జుట్ల శంకర్ ఆనంద్ సాగరు జుట్ల సాగరు నరసింహారెడ్డి చైర్మన్ పి బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.




# భూ భారతి – 2025 చట్టంపై రెవెన్యూ అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి



**వనపర్తి టౌన్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి - 2025 చట్టంపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు - 2025 చట్టంపై తహసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, ఆర్ ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బందితో పాటు ఇతర అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అందరికీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి స్థానంలో భూభారతి భూమి హక్కుల రికార్డు - 2025 చట్టాన్ని కొత్తగా తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టంపై రెవెన్యూ అధికారులు ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. చట్టంలోని అన్ని నియమాలను చదివి తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే అవగాహన కార్యక్రమంలోనే అడిగి నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా తహసిల్దార్లు చట్టం లోని ప్రతి ఒక్క అంశం పైన అవగాహన సాధించాలన్నారు. ప్రభుత్వం ఈ నూతన చట్టం ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించనుందని తెలిపారు. తహసిల్దారు చేసిన మ్యూటేషన్లు, జారీ చేసిన పాస్ పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డిఓకు లేదా కలెక్టర్కు అప్పీలు చేసుకునేలా రెండు అంచల అప్పీలు వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా వారసత్వంగా సంక్రమించే భూముల మ్యూటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.భూ భారతి చట్టం-2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క భూకమతానికి యూనిక్ ఐడి భూదార్ ఇవ్వడం గురించి కూడా తెలియజేశారు. ప్రభుత్వ భూముల గురించి మాట్లాడుతూ ప్రతి మండలంలో గవర్నమెంట్ ల్యాండ్ బ్యాంక్ నిర్వహించాలని, ఏ సర్వే నెంబర్లో ఎంత ల్యాండ్ ఉంది అది ఏ పరిస్థితిలో ఉందనే వివరాలను క్రమ పద్ధతిలో ఉంచుకోవాలని సూచించారు.

**రైతులకు అవగాహన కార్యక్రమాలు**

భూ భారతి చట్టం- 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఏప్రిల్, 17 నుండి మండలాల వారీగా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టం పై అవగాహన, అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. రైతులతో అవగాహన కార్యక్రమాల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులను గుర్తించాలి**

వనపర్తి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలెట్ గ్రామాలు కాకుండా మండలాల వారీగా అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించే బాధ్యతను అప్పగించాలన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:** నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన వారినే ఎంపిక చేయాలన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల యాక్షన్ ప్లాన్ పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని, గత జనవరి 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారని, అలాగే ఫిబ్రవరి 21న నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి గ్రామంలో ఓ లబ్ధిదారు రాలికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమి పూజ చేశారని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మండలంలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారికి బుధవారం సాయంత్రం వరకు మొదటి విడత రూ. లక్ష వారి ఖాతాలో జమ అవుతుందనే సమాచారం వచ్చిందని కలెక్టర్ తెలిపారు. అలాగే నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిన 3500 ఇండ్ల కోసం అర్హత కలిగిన వారినే ఎంపిక చేయాలని, జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో చిన్న పొరపాటు కూడా జరగడానికి వీలులేదని ఆమె తేల్చి చెప్పారు. దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు వెళ్లి ప్రస్తుతం వాళ్ళు ఉంటున్న ఇంటిని, పై కప్పు ను పరిశీలించిన తర్వాతే ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంపిక చేయాలని ఆమె ఆదేశించారు. హైదరాబాద్, లేదా వేరే ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారిని ఎంపిక చేయ వద్దన్నారు. ఎలిజిబుల్ విత్ ల్యాండ్ ప్రకారమే ఎంపిక ఉండాలన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఈ నెల 21 వరకు దరఖాస్తుల జాబితా ఎంపీడీవోలకు చేరుతుందని, ఈ నెల 30 వరకు ఇచ్చిన కోటా కు క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఎంపిక చేయాలని ఆమె సూచించారు. మే 2న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అర్హుల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఎవరో ఫోన్ చేశారని, అనర్హులను పథకానికి ఎంపిక చేసినా గ్రామస్తుల నుంచి అభ్యంతరాలు వస్తాయని, ఈ విషయం దృష్టిలో పెట్టుకొని అర్హుల ఎంపిక పగడ్బందీగా, పారదర్శకంగా చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఈ నడి వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హౌసింగ్ పీడీ శంకర్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంపీవో లు, మున్సిపల్ కమిషనర్లు,ఆర్ డబ్ల్యూఎస్,ఇరిగేషన్, హౌసింగ్ ఏ ఈ లు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ ప్రోగ్రాం

**అలంపూర్, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో ని హరిజనవాడ హైస్కూల్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ ప్రోగ్రామ్స్ బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు.తక్కువ బరువు ఉన్న పిల్లల ఎదుగుదల కోసం తీసుకోవలసిన వ్యాధి నిరోధక టీకాల గురించి సిడిపిఓ సుజాత వివరించారు. ఆహారం ,మరియు బిడ్డ యొక్క మొదటి 1000 రోజుల గురించి తెలిపారు. పిల్లల అభివృద్ధి దశల గురించి తల్లులకు వివరించడం జరిగింది. మహిళ గర్భిణిగా నమోదైనది మొదలుకొని, బిడ్డ పుట్టినది మొదలుకొని రెండు సంవత్సరాల వయస్సు వరకు తీసుకోవలసిన పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి అని సిడిపివో తెలిపారు. అలాగే వ్యాధి నిరోధక టీకాలు, బిడ్డకు ఏడవ నెల నుండి తల్లిపాలు ఇస్తూ అనుబం ఆహారం కొనసాగించాలన్నారు. ఈ దశలోనే బిడ్డకు మెదడు పెరుగుదల బాగుంటుందన్నారు. బిడ్డ ఉండవలసిన బరువు ,ఎత్తు ,పోషణ స్థితి గురించి వివరించడం జరిగింది. గర్భిణీ మరియు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్న ప్రాసనం నిర్వహించారు.కార్యక్రమంలో సిడిపిఓ సుజాత, సూపర్వైజర్ నర్గీస్, ,డాక్టర్ రేష్మ, ఏఎన్ఎం శ్యామలాదేవి, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లల తల్లులు, సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు ఎమెలమ్మ, శాంతమ్మ, నర్మద, భారతి,



రూప ప్రియ, మాధవి పుష్పావతి, సావిత్రి, వరలక్ష్మి,లక్ష్మీకాంతమ్మ, ఎన్జీ లక్ష్మీదేవమ్మ, కే లక్ష్మీ దేవమ్మ, హెల్పర్లు, ఆశా కార్యకర్తలు చిట్టెమ్మ విజయమ్మ జయమ్మ అంజలి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** నాగర్కర్నూల్ జిల్లా చారకొండ-దేవరకొండ రోడ్డులో ఎర్రగుంటపల్లి వద్ద మంగళవారం రాత్రి జరిగిన యాక్సిడెంట్లో ఇద్దరు చనిపోయిన సంఘటన చోటుచెసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తికి చెందిన కార్తిక్, అరవింద్ ఇద్దరు పని నిమిత్తం ద్విచక్రవాహనం పై దేవరకొండకు వెళ్ళి తిరిగి కల్వకుర్తికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం వారిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-తాడూరు ఆరోగ్య కేంద్రం తనిఖీలో కలెక్టర్**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ వైద్యాధికారులను ఆదేశించారు.బుధవారం తాడూరు మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేసారు.ఈ సందర్బంగా అధికారులతో కలెక్టర్ మట్లాడుతూ వడదెబ్బ గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, మందులు నిల్వచేయి స్టోర్ రూమ్ లను పరిశీలించి,ఆయా వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి,వారికి అందుతున్న సేవలపై కలెక్టర్ ఆరా తీశారు.అదేవిదంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని,ఒపీని అనుసరించి సరిపడా మందులు అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా అవగాహన కలిగించాలని, వడదెబ్బకు గురైన వ్యక్తులకు వెంటనే ప్రథమ చికిత్స అందించేటట్లు విస్తృత అవగాహన కల్పించాలని వైద్యులను ఆదేశించారు.ప్రభుత్వ



ఆసుపత్రుల పట్ల ప్రజలలో నమ్మకం పెంచేలా అంకిత భావంతో సేవలు అందించాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం,జిల్లా వైధ్యాధికారి స్వరాజ్యలక్ష్మి,సంబంధిత వైద్యాధికారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ సీడు విత్తనాలు పట్టివేత

**12 క్వి.75 కేజీల నకిలీ సీడ్ విత్తనాలు స్వాధీనం**

**విత్తనాల విలువ మూడు లక్షలకు పైగా ఉంటుంది**



**గద్వాల( ప్రజా జ్యోతి)ఏప్రిల్ 16:** మల్దకల్ మండలం కుర్తిరావల్ చెరువు గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో సబ్ ఆర్గనైజర్ కు చెందిన సీడ్ విత్తనాలు 12 క్వింటాల 75 కేజీల వ్యవసాయ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వాధీనం విత్తనాల విలువ సుమారు 3 లక్షలకు పైగా చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాలు నందు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని పేర్కొన్నారు.ఇందిరమ్మ పథకం క్రింద అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని,పూర్తి పారదర్శకంగా ఎంపిక ఉండాలన్నారు.ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఎంపీడీవోలకు ఆదేశించారు.గ్రామ స్థాయిలో అధికారులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు.ఎంపీడీఓలు క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో స్థలాలను గుర్తించి బేస్మెంట్ నిర్మాణం నిర్ధారించాలని ఆదేశించారు.ప్రతి వారం నిర్మాణ పురోగతిపై నివేదికను సమర్పించాలని పేర్కొన్నారు. జాబితాలో కేవలం అర్హులే ఉండేలా పునఃపరిశీలన చేయడంతో పాటు,నిరాకరణ శాతంపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్లకు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఎంపిక చేసిన గ్రామంలో ఒక ఇల్లు నిర్మించి,తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించడానికి లబ్ధిదారులు ఆలస్యం చేయకూడదని,వీలైనంత త్వరగా పనులు మొదలు పెట్టేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం అందిస్తున్న నిధులు,సౌకర్యాలు పూర్తిగా వినియోగించుకుని నిర్మాణాలు నాణ్యతతో,వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పై సమీక్ష జరిగింది.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాజీవ్ యువ వికాసం క్రింద జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,క్రిస్టియన్ మైనారిటీ ల నుండి వచ్చిన దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలు ప్రభుత్వ సూచనల ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ రావు,డిపిఓ నాగేంద్రం,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడిఓలు,హౌసింగ్ ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా లో సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా త్రాగునీరు అందించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** వేసవి కాలంలో జిల్లా వ్యాప్తంగా తాగు నీటి సమస్య తలెత్తకుండ ప్రణాళిక బద్దంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో మండలాల వారీగా త్రాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామ పంచాయతీలు,మున్సిపల్ పరిధిలో త్రాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.త్రాగునీటి మొత్తం డిమాండ్,సరఫరా సమతుల్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని,నీటి కొరత ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలన్నారు.నీటి సరఫరాకు అవసరమైన అత్యంత ప్రాధాన్యత గల పనులను చేపట్టే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.జిల్లాలో త్రాగునీటి సరఫరా ప్రభావితం కాకుండా బల్క్ వాటర్ సప్లై,ఓహెచ్ఎస్ఆర్,సింగిల్ ఫేజ్ చేతిపంపులు,ప్రైవేట్ బోర్ వెల్స్,ట్యాంకర్లు వంటి అన్ని మార్గాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు.ఎక్కడైనా నీటి కొరత ఏర్పడినట్లయితే తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి నిరంతరం త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మోటార్ల రిపేర్లు,పైప్‌లైన్లలో లీకేజీలు ఉంటే వెంటనే సరిచేయాలని ఆదేశించారు.ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులు,ఏఈలు నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఇంచార్జ్ డిపిఓ నాగేంద్రం,మిషన్ భగీరథ ఈఈ ఏంట్రా శ్రీధర్ రెడ్డి,గ్రిడ్ ఈఈ పరమేశ్వరి,మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలు,డీఈలు,ఏఈలు పాల్గొన్నారు.



## చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలి

**-జిల్లా టీకాల అధికారి డా.రవికుమార్ నాయక్**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం ఆరోగ్యప కేంద్రాన్ని బుధవారం జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే.రవి కుమార్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా 12 రకాల వ్యాధి నిరోధక టీకాలు చిన్నపిల్లలకు తప్పనిసరిగా వేయించాలన్నారు.కార్యక్రమంలో పర్యవేక్షకులు తామర,మహిళా ఆరోగ్య కార్యకర్త మీనా కుమారి,సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీజీ సెట్ ఫలితాల్లో ఎస్వీఎం విద్యార్థుల ప్రతిభ

**నర్వ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** ఇటీవల వెల్లడించిన టీజీ సెట్ ఫలితాల్లో నర్వ ఎస్వీఎం విద్యార్థులు సత్తా చాటారని ఆ పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ తెలిపారు.బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వారి పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు 5,6,7,8వ తరగతికి ప్రవేశ పరీక్షలు రాయగా అందులో 10 మంది విద్యార్థులు అర్హత సాధించారన్నారు.మా పాఠశాల ప్రైవేట్ పాఠశాల అయినప్పటికీ కేవలం పేద విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని,గురుకుల ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు అర్హత సాధిస్తే వారి భవిష్యత్తు బావుంటుందనే ఉద్దేశంతో మేము ప్రోత్సహిస్తున్నామన్నారు. ఉదయం,సాయంత్రం గురుకుల ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించి,ప్రాక్టీస్ టెస్ట్‌లను పెట్టి పరీక్షలకు సిద్ధం చేసి విజయం సాధించడం జరిగిందన్నారు .ప్రతిభ చాటి సీట్లు పొందడంలో కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని,అందుకు సహకరించిన విద్యార్థుల తల్లి దండ్రులకు కరస్పండెంట్ సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు...

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- వెల్దుర్తి పశు వైద్యాధికారి రేఖ రసజ్ఞ**

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 16:** వెల్దుర్తి. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని వెల్దుర్తి పశు వైద్యాధికారి రేఖ రసజ్ఞ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తి లో పశు వులకు గాలికుంటు టీకాల శిబిరాన్ని ప్రారంభించి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని, మండలంలో 7332 పశు వులు ఉన్నాయని, మే 14 వరకు గ్రామాలలో గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి ఫజల్, వెటర్నరీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచాలి



**నాగర్ కర్నూల్,( టౌన్ )ఏప్రిల్ 16దప్రజా జ్యోతి :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదును పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ మండలంలోని గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోస్టర్ను కార్పొరేట్ స్థాయిలో రూపొందించి అందరిని ఆకట్టుకునేలా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.కురుమయ్య అడ్మిషన్లు ప్రారంభమైనట్టు వినూత్నంగా రూపొందించిన కరపత్రాన్ని బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ. రమేష్ కుమార్ ఆవిష్కరించారు.ఉచితంగా బుక్స్, యూనిఫామ్స్, క్వాలిటీ ఎడ్యుకేషన్, డిజిటల్ క్లాస్ రూమ్, ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్, స్పోర్ట్స్, గేమ్స్ వంటి సదుపాయాలు,అనుభవజ్ఞులైె ఉపాధ్యాయులు,సంస్కారం విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ పోస్టర్ విద్యార్థులు,వారి తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకునేలా రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు కురుమయ్యను డిఇఓ అభినందించారు.పాఠశాల స్థాయిలో బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం, మన ప్రభుత్వ బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు చేపట్టాలని ఆయన సూచించారు.నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, రెండు జతల ఉచిత ఏకరూప దుస్తులను అందించడంతోపాటు అనుభవజ్ఞులైన నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యనందిస్తూ విద్యార్థులకు సంస్కారంతోపాటు విలువలను నేర్పి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత కేవలం ప్రభుత్వ పాఠశాలల పైనే ఉంటుందని,ఆ విధమైన అవగాహన గ్రామస్థాయిలో తల్లిదండ్రులకు కల్పించేందుకు ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృషి చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేలా ఉపాధ్యాయులు పని చేయాలని డిఇఓ రమేష్ కుమార్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి, గుడిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి కురుమయ్య, ఏసి రాజశేఖర్ రావు, స్కూల్ గేమ్ కార్యదర్శి పాండు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లాలో శుభమస్తు ఫంక్షన్ హాల్ లో బుధవారం నాగర్ కర్నూలు జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.వెంకట్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె హుస్సేన్,రాష్ట్ర కోశాధికారి మాధవ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జగదీష్ గౌడ్,కుటుంబ భరోసా ఇంచార్జ్ నాగరాజు,రాష్ట్ర నాయకులు శ్రీధర్సార్, జంగారెడ్డి, రూపేందర్,శేఖర్ గౌడ్, మరియు ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర సహాయ కార్యదర్శి భీమా చారి మరియు ఎలక్షన్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ షఫీ ,రాష్ట్ర మహిళా విభాగం సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏషాల శారద, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జయ మాధురి, నాగర్ కర్నూల్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నిర్మల,హారిక వివిధ జిల్లాల నుంచి వచ్చిన రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు హాజరైనారు నాగర్ కర్నూలు జిల్లాలోని సీనియర్లు మరియు పెద్దలు మరియు మహిళా మణులు మరియు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ మిత్రులు హాజరైనారు జిల్లా సభ్యులు మరియు రాష్ట్ర సభ్యుల అందరి సమక్షంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె.హుస్సేన్ నూతన కమిటీ సభ్యులను నాగర్ కర్నూల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంఘం అధ్యక్షులు శ్రీమిత్ర రాజు మరియు ప్రధాన కార్యదర్శి కృష్ణ ని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సభ్యులందరి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి జిల్లా ఎన్నికల కమిటీ సభ్యులు మరియు నాగర్ కర్నూలు జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సభ్యులందరూ కూడా నూతన కమిటీ సభ్యులకు శుభాభినందనలు తెలిపారు.



# సమీకృత బాలికల వసతి గృహాన్ని అకస్మికంగా తనిఖీ

**కొడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 16:** సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలని క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన, పరిశుభ్రతతో కూడిన నూతన మెనూ పగడ్బందీగా అమలు కావాలని దీనికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కొడిపల్లిలోని సమీకృత బాలికల వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 105 ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో శుభ్రతలో రాజీ పడకుండా నాణ్యతతో కూడిన నూతన మెనూ పగడ్బందీగా అమలవుతుందని, కొడిపల్లి బాలికల వసతి గృహంలో మొన్న జరిగిన సంఘటన పై స్పందించడం జరిగిందన్నారు. అస్వస్థతకు గురైన బాలికలను వసతి గృహంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చికిత్సలు అందించడం జరిగిందని వివరించారు. , ఎవరికి ఎటువంటి అపాయం లేదని వివరించారు. ఈ సంఘటనపై కలెక్టర్ స్వయంగా వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది ప్రస్తుత సౌకర్యాలు పట్ల విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ స్వయంగా మొబైల్ నెంబర్ విద్యార్థినిలకు అందించి ఎటువంటి సమస్య ఉన్న తనకు కాల్ చేయాలని చెప్పడం జరిగింది. జిల్లాలో ఇకముందు సంక్షేమ పాఠశాలలు వసతిగృహాల్లో ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేటట్లు వార్డెన్లకు ఆదేశించడం జరిగిందన్నారు విద్యార్థినిలు అస్వస్థత సంఘటనపై దర్యాప్తు ముమ్మరం చేయడం జరిగిందని నివేదికల ఆధారంగా బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజాసేవ కర్తవ్యం గా ఉద్యోగులు తమ విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచేసి, పిల్లలకు ఉన్నత విలువలతో కూడిన విద్యా బోధన, అందించాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి...

**-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి.**

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 16 :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధి పొందాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తి మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు పండించి ధాన్యం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నే విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. వరి మేలు రకం క్వింటాల్‌కు రూ.2320, సాధారణ రకం రూ.2300లకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరంగల్ జిల్లాలో జరగబోయే కేసిఆర్ రాజోత్సవ సభను విజయవంతం చేయాలి



**అనంతరం వరంగల్ జిల్లాలో 27న జరగబోయే కెసిఆర్**

రాజోత్సవ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ సభకి నర్సాపూర్ నియోజక వర్గం నుండి 3000 మంది కార్యకర్తలు హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ, తాజా మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు కోదండ కృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి మోహన్ రెడ్డి, జగ్గ అశోక్, బబ్బురు సత్యనారాయణ గౌడ్, రమేష్ చందర్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన

**నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు**

**తాలు లేకుండా శుభ్రపరిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలి**

**ప్రణాళికా బద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు ఎమ్మెల్యే**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ -16:** రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.బుధవారం శాసనసభ్యులు నియోజకవర్గ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శంకరంపేట గవలపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మెదక్ ఆర్డీవో రమాదేవి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి 2024-25 వరి పంట కోనుగోలు నిమిత్తం ధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు.రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు



రూ.2320 , సాధారణ రకానికి రూ.2300 నిర్ణయించి నందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటిన బాల్య మిత్రులు

**చిన్ననాటి మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత,**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 16 :** తమతో పాటు చదువుకున్న బాల్యమిత్రుడు అకాల మరణం చెందాడని తెలుసుకొని మానవత్వంతో ఆర్థిక సాయం అందజేసిన మిత్రులు,శివ్వంపేట మండలం పెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన గుండ కొమరయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది.ఆ విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు గుండ కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించి నగదు 27,000 రూపాయలు ఆర్థిక సాయం మిత్రుని కుటుంబానికి అందజేశారు,ఈ ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు కాముని అనిల్ కుమార్,వడ్ల వీరేశం చారి,దొంతి నారాయణ గౌడ్,రేవు యాదగిరి,ఆంజనేయులు ఉన్నాడు

